క్లుప్తంగా

పరామర్శ



వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలో ఇటీవ ల అనారోగ్యంతో మృతిచెందిన మామిడిశెట్టి కమలమ్మ కుటుంబాన్ని మంత్రి ధనసరి సీతక్క బుధవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు, మృతురాలి కుటుంబసభ్యులు మామిడిశెట్టి స్వామి, ధర్మేందర్, కోటిలను ఓదార్చారు. కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బండి శ్రీనివాస్, జంగిలి రవి, చెన్నోజు శ్రీనివాస్, భూస సాంబయ్య, జాకీర్, నల్లా కోటి, కొడారి చేరాలు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని ఆరుగుంటపల్లి వద్ద రహదారిపై వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ ఎస్సై వెంకటేశ్వరరావుతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులోని బ్యాగులు, వస్తువులను సోదాలు చేశారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సన్మానం



గోవిందరావుపేట: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో మండల కేంద్రానికి చెందిన వ్యక్తి తుమ్మల రామకృష్ణ చేసిన సేవలకు పస్రా ఎస్సై షేక్ మస్తాన్ శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జాతర బందోబస్తు దృష్ట్యా పస్రా స్టేషన్ పరిధిలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఐదు రోజుల పాటు విధులకు వచ్చిన పోలీసులకు అవసరమైన సేవలు అందిస్తూ తమకు సహకరించిన తుమ్మల రామకృష్ణను అభినందిస్తూ శాలువాతో సత్కరించినట్లు తెలిపారు.

ఆలయ చైర్మన్‌గా ప్రసాద్



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా మడుగూరి ప్రసాద్‌ను ఎండోమెంట్ అధికారులు, సభ్యులు ఎన్నిక చేశారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు. అంతేకాకుండా పది మంది సభ్యులు డైరెక్టర్లుగా కొలువుదీరారు. నూతన చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పన్ను బకాయిదారులపై అధికారుల కొరడా

భూపాలపల్లి: ఆస్తి పన్ను బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. వందశాతం వసూలు చేసేందుకు గాను పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిలపై దృష్టి సారించారు. ఈ మేరకు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి పన్నులను వసూలు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని వారికి నోటీసులు జారీ చేసి ఆస్తులను జప్తు చేస్తున్నారు. 14వ వార్డు జంగేడుకు చెందిన ఓ వ్యక్తి రూ. 7,800 పన్ను బకాయి ఉండగా బుధవారం అతడి ఇంటి తలుపులు జప్తు చేసుకొని నల్లా కనెక్షన్‌ను తొలగించారు. అయితే చిన్న మొత్తంలో బకాయి ఉన్న వారిపై కొరడా ఝులిపించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రూ. లక్షల్లో బకాయి ఉన్న వారిని వదిలేసి రూ.వేలల్లో బకాయి ఉన్న వారి ఆస్తులు జప్తు చేయడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

సీసీఎస్ సీఐగా రవీందర్

గణపురం: సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సీఐగా గద్ద రవీందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గణపురం మండల కేంద్రంలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఆయన విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన పులి వెంకట్ హుజూరాబాద్ రూరల్ సీఐగా బదిలీ పై వెళ్లగా భద్రాద్రి కొత్తగూడెం అశ్వపురం నుంచి రవీదర్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అసాంఘిక, అక్రమ కార్యక్రమాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



ఏటూరునాగారం: మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ప్రేమలత

ఎస్ఎస్ తాడ్వాయి: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.విజయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని వెలుగు కార్యాలయం వద్ద మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ మాట్లాడుతూ.. విద్య, వైద్య, యుద్ధ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు ఇంకా ఉన్నతి సాధించాలన్నారు. బాలికలపై నేటి సమాజంలో ఎన్నో విధాల వేధింపులు జరుగుతున్నాయన్నారు. అనంతరం సఖి వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ కల్పన మాట్లాడుతూ.. సఖి కేంద్రం ద్వారా వివిధ రకాల వేధింపులు ఎదుర్కొంటున్న బాలికలు, మహిళలకు అందించే వివిధ రకాల సేవల గురించి వివరించారు. అలాగే జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా అందించే సేవలను తెలిపారు. అత్యవసర సమయాల్లో మహిళలు టోల్ ఫ్రీ నంబర్లు 1098, 112, 181 ఫోన్ చేసి సేవలు పొందాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రజిని, సోషల్ వర్కర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, వీఓ లీడర్స్, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఎలాంటి ఒత్తిడికి లోనుకావొద్దు

ఏటూరునాగారం: విద్యార్థినులు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ప్రేమలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె చిన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రేమలత హాజరై మాట్లాడారు. విద్యార్థినులు ఎలాంటి ఒత్తిడికి లొంగకుండా ముందుకు సాగుతూ తమకు గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలన్నారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీఓ హేమలత మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు ఉన్నా పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జీవవేణి, విజయలక్ష్మి, రవీందర్, ఉమారాణి, స్వామి, రేణుక, ఫాతిమా, జ్యోతి, వెంకటయ్య, సంగీత, సంపత్, ఘన్‌సింగ్, రమేష్, శ్రీధర్, సురేష్ పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న విజయ



వాజేడు: సమావేశంలో పాల్గొన్న మహిళలు

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

వాజేడు: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పుష్పలత, రమాదేవి అన్నారు. మండల పరిధిలోని ఏడ్జర్లపల్లి గ్రామంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై అశోక్

వెంకటాపురం(కె): విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్సై అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మారక ద్రవ్యలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరస్తుల వల్ల నష్టపోయినట్‌లైతే 1903కి కాల్ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేయటం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. గంజాయి విక్రయించిన, వినియోగించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి

అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొర్రవానిగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎమైన సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహాయ సహకారాలను అందించేందుకు పోలీసులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

ములుగు: జిల్లా కేంద్రంలోని శివాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా చేపట్టనున్న సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాన్ని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పెండ్యాల జయశ్రీ శిష్య బృందంచేత కూచిపూడినృత్య ప్రదర్శన, రామకృష్ణ భజన మండలితో భజన, విక్రం బృందం చే మిమిక్రీ ప్రదర్శనలు ఉంటాయని బలరాం తెలిపారు. జాగరణ చేసే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీంద్రాచారి, గాదం కుమారస్వామి, విశ్వనాథ్, శంకర్, సంపత్, నవీన్, ప్రవీణ్, బాబురావు, వెంకటేశ్వర వర్మ, రవిరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు గిరి

కన్నాయిగూడెం: ఏజెన్సీ గ్రామాల్లో జీవనం సాగస్తున్న ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఎంసీహెచ్ వైద్యుడు ఎం.గిరి అన్నారు. మండలంలోని తుపాకులగూడెం గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ.. గ్రామంలో ఓపీ 90 మందికి చూడగా అందులో 10 మంది జ్వరంలో బాధపడుతున్నారని సుమారు 40 మందికి ఆర్‌డీటీ పరీక్షలు చేశామన్నారు. ఎలాంటి పాజిటివ్ కేసులు వెలువడలేదన్నారు. 30 మంది బాడీ పేన్స్‌తో ఉన్నట్లు గుర్తించామన్నారు. 20 మంది జనేద్రల్ సమస్యలతోని ఉండగా నలుగురు డయోరియతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. ప్రజలు కలుషిత తాగు నీరు, పాడైన ఆహార పదార్థాలు తీసుకోవద్దన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తారగాలన్నారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రమణ కుమారి, ఏఎన్ఎంలు ఊర్మిళ, సబిత, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్, ఓంప్రకాశ్, భాస్కర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

వాజేడు: మండలంలోని పలు అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాట్ల వీరవెంకట సీతారామ రాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పొదెం వీరయ్య ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. మండలంలో 1.30 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దంతులూరి విశవనాథ ప్రసాదరాజు, విక్రాంత్ సంజీవ, ఆదినారాయణ, సరబాబు, రాంబాబు, చంటి బాబు, షాబీర్ పాషా తదితరులు ఉన్నారు.

'అభివృద్ధి కాలేదనడం సరికాదు'



వాజేడు: మాట్లాడుతున్న వాసు



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న హుస్సేన్

వాజేడు: మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య గత ప్రభుత్వంలో ఎవరిని కలువక పోవడం మూలంగా భద్రాచలం నియోజక వర్గంలో అభివృద్ధి కాలేదని ప్రస్తుత ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అనడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాట్ల వీర వెంకట సీతారామ రాజు(వాసు) అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. పొదెం వీరయ్య అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు కావాలని ఎన్ని సార్లు అడిగినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. దంటులూరి విశ్వనాథప్రసాదరాజు, విక్రాంత్, ఆదినారాయణ, రాంబాబు, ఖాజావళి, షాబీర్ పాషా ఉన్నారు.

వెంకటాపురం(కె): మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సైయ్యద్ హుస్సెన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎలాటి కృషి చేయలేదని అనడం సరికాదన్నారు. పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు,నాయకులు చిడెం శివ,ఎంపీటీసీ రవి, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నిర్వాహకులు

మంగపేట: మండలంలోని నర్సింహాసాగర్ పంచాయతీ పరిధిలోని శనిగకుంటలో ఇటీవల దేవేందర్ పూరిలుశ్ దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబాన్ని జ్వాలా చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు బుధవారం పరామర్శించారు. ట్రస్టు అధ్యక్షుడు కోడెల నరేష్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, రూ 2,000 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు రాకేష్, సయ్యద్‌బాబా, సతీష్, రోహిత్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు



ఆలయం వద్ద వేస్తున్న చలువ పందిళ్లు

ఏటూరునాగారం: మండలంలోని షాపెల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువై ఉన్న రాజన్నగుట్టలోని శివాలయాన్ని శివరాత్రి వేడుకల్లో భాగంగా ముస్తాబు చేస్తున్నారు. రాజన్నగుట్టకు వెళ్లే దారిని శుభ్రం చేసి, చలువపందిళ్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మాదరి రాజు తెలిపారు. అలాగే విద్యుత్ లైట్లుతోపాటు దుకాణాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శివపార్వతుల కల్యాణాన్ని తిలకించాలని ఆయన కోరారు.

ముసలయ్య జాతరను విజయవంతం చేయాలి



ములుగు రూరల్: మండల పరిధిలోని రాయనిగూడెంలో ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్వహించే ముసలయ్య జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పూజారి తవిటి నారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం ఆలయం వద్ద కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ జాతరకు జిల్లాతో పాటు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. ఈ నెల 13న బుధవారం గుడి మెలుగుట, గురువారం వన దేవతలు వస్తారని తెలిపారు. శుక్రవారం భక్తులు మొక్కులు, శనివారం వన ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెలు పుష్పనీలా, చిన్ని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవులను వదిలి గ్రామాలకు రండి..



వాజేడు: పోస్టర్లను అతికిస్తున్న పోలీసులు



కన్నాయిగూడెంలో..

వాజేడు: మావోయిస్టులు అడవులను వదిలి గ్రామాలకు రావాలని వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ పేర్కొన్నారు. వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం సీఐ కుమార్, వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మావోయిస్టులకు పునరావాసం కల్పించడానికి సంబంధించిన వాల్ పోస్టర్లను అతికించారు.

కన్నాయిగూడెం: మావోయిస్టులు గ్రామాలకు రావాలని కోరుతూ ఉన్న పోస్టర్లను ఎస్సై సురేష్ మండలంలోని వివిధ గ్రామాల్లో గోడలపై బుధవారం అతికించారు. మండల కేంద్రంతో పాటు బుట్టాయిగూడెం, చింతగూడెం, లక్ష్మీపురం, తుపాకులగూడెంతో పాటు వివిధ గ్రామాల్లో తిరిగి జన ప్రభావిత ప్రాంతాల్లో పోస్టర్లను తికించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కన్నాయిగూడెం: ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏటూరునాగారం సీఐ రాజు అన్నారు. మండలంలోని బుట్టాగూడెంలో ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా సీఐ హాజరై మాట్లాడారు. ప్రజలు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని తెలిపారు. మావోయిస్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి భయందోళనలు వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

భయాందోళనకు గురిచేస్తే చర్యలు



మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

మంగపేట: సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలో లేనిపోని వదంతులను ప్రచారం చేసి ప్రజలను భయాందోళనకు గురిచేసే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై గోదారి రవికుమార్ హెచ్చరించారు. బుధవారం ఎస్సై మాట్లాడుతూ.. మల్లూరులో ఓ గుర్తు తెలియిన మతిస్థిమితం లేని వ్యక్తి స్థానికులకు కనిపించగా కొందరు యువకులు అతను చిన్నపిలలను ఎత్తుకుపోయే వ్యక్తి అంటూ వెంబడించినట్లు తెలిపారు. దీంతో భయంతో ఆ వ్యక్తి పరుగులు తీస్తుండగా వెంబడించి వీడియే చిత్రీకరించి వివిధ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేసి అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. సదరు వ్యక్తి గురించి ఆరా తీయగా అతని ఆచూకీ లభించిందన్నారు. తాడ్వాయి మండలం బయ్యక్కపేటకు చెందిన కలుము జోగు గుర్తించామన్నారు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో గత 15 రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి వివిధ గ్రామాల్లో సంచరిస్తున్నట్లు మంగపేట మండలానికి వచ్చినట్లు వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని ఆ వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. మండల ప్రజలు ఇలాంటి అసత్యపు పుకార్లను నమ్మొద్దన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



ఇలా త్రిపాఠికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వాజేడు: మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాజేందర్ మాట్లాడుతూ.. వారం రోజులుగా గుమ్మడిదొడ్డి గ్రామస్తులు జ్వరం, వాంతులు, విరేచనాలు, ఒంటి నొప్పులు, కాళ్ల వాపులతో బాధపడుతున్నట్లు తెలిపారు. స్థానికంగా వైద్య పరీక్షలను చేసి వైద్యం అందించినప్పటికీ అనారోగ్యం నుంచి బయటపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్‌ను కలువగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ గ్రామాన్ని గురువారం సందర్శించి తగిన చర్యలను తీసుకుంటామని తెలిపినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఎం నాయకులు కొర్ర రాజు, తోకల రవి, వేల్పుల మహేష్, నర్సింహం ఉన్నారు.

'మేరా యువ భారత్'ను సద్వినియోగం చేసుకోవాలి



ప్రిన్సిపాల్ చిన్నతో మాట్లాడుతున్న విజ్ఞప్త, సాంబశివరెడ్డి

ఏటూరునాగారం: మేరా యువ భారత్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్పైసెస్ బోర్డు ఏడీ విజ్ఞప్త, జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం కామర్స్, ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు 'మేరా యువభారత్ ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న 150 పైగా విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని నిర్ణయించామని తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం సూక్ష్మ, లఘు పరిశ్రమలు, సుగంధ పంటల ఉత్పత్తులు, ఎగుమతులు ప్రోత్సాహకాల గురించి విద్యార్థులకు వివరించామన్నారు. పారిశ్రామిక విధానం, నైపుణ్య అభివృద్ధిపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు కోటిలింగం, కల్పనాకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులతో నమునా ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు అవినాష్, చందు, మణిదీప్, నవ్యశ్రీ పోటి చేశారు. వీరికి ఎన్నికలు నిర్వహించగా విద్యార్థి నాయకుడిగా అవినాష్ విజయం సాధించాడు. పోలింగ్ ఆఫీసర్స్‌గా హైమత్, మనోజ్, నందిని, శ్రీవరుణ్ బీఎల్ఓగా కీర్తన, మరికొందరు విద్యార్థులు పోలింగ్ ఏజెంట్‌గా, కౌంటింగ్ ఏజెంట్‌గా ఉన్నారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.